
www.kalamjyothi.com

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

ఆదివారం
01.11.2026



- పల్లె, పట్టణాల్లో ట్యాంకర్లే దిక్కు
- నీటిని పొదుపుగా వాడుకోవాలి
- ముమ్ముందు సమస్య మరింత జటిలం
- తాగునీటి కోసం రూ.120 కోట్లు విడుదల : మంత్రి సీతక్క

తాగునీటి కటకట

రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ మాసంలోనే తాగు, సాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చడంతో ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. ఎల్ నినో ప్రభావంతో గ్రామాలు, పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా భూగర్భ జలాలు అడుగంటిపోయి సర్వత్రా ట్యాంకర్లే దిక్కయ్యే పరిస్థితి దాపురించింది. రానున్న రోజుల్లో సమస్య మరింత జటిలంగా మారే ప్రమాదం ఉన్నందున ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రభుత్వం హెచ్చరిస్తూనే, మరోవైపు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అత్యవసర చర్యల కింద రూ.120 కోట్లు విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు.

కలంజ్యోతి, బ్యూరో

2 లో..





తాగునీటి కోసం రూ.120 కోట్లు విడుదల.. రాష్ట్రంలో నెలకొన్న తాగునీటి సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రజలు పడుతున్న నీటి ఇబ్బందులను తొలగించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర తాగునీటి సరఫరా, బోరుబావుల మరమ్మతులు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం రూ.120 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.


ముమ్ముందు సమస్య మరింత జటిలం..

పచ్చే రోజుల్లో ఎండల తీవ్రత పెరిగేకొద్దీ భూగర్భ జలాలు మరింత లోతుకు పడిపోయే అవకాశం ఉన్నందున తాగునీటి సమస్య మరింత జటిలంగా మారే సూచనలు కనిపిస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పరిస్థితి మరింత విషమించకముందే గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. స్థానిక పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ తక్షణ ఉపశమన చర్యలకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

అక్రమ అండాల ముఠా గుట్టురట్టు

- హాస్టల్ ముసుగులో దందా
- ప్రధాన సూత్రధారి దుర్గాప్రసాద్ అరెస్ట్
- 30 మంది బాధితుల రక్షణ
- కార్పొరేట్ ఐవీఎఫ్ కేంద్రాలకు విక్రయం
- నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం : పోలీసులు

ఒక్కో యువతికి రూ.30 వేలు ఎర..





హైదరాబాద్‌లో పేద యువతుల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని ఒక్కొక్కరికి రూ.30 వేలు ఎరవేస్తూ అక్రమంగా అండాలు సేకరిస్తున్న మాఫియా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మహిళా హాస్టల్ ముసుగులో ఇతర రాష్ట్రాల యువతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ముఠా ప్రధాన సూత్రధారి దుర్గాప్రసాద్‌తో పాటు పలువురిని మల్కాజ్‌గిరి ఎస్‌ఓటీ, బేగంపేట, సరూర్‌నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సేకరించిన అండాలను మెట్రో నగరాల్లోని ఐవీఎఫ్ కేంద్రాలకు విక్రయిస్తున్న ఈ నెట్‌వర్క్‌పై దర్యాప్తు వేగవంతం చేశామని అధికారులు వెల్లడించారు.

– కలంజ్యోతి, హైదరాబాద్



2 లో..

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
2
ఆదివారం 01.11.2026
www.kalamjyothi.com





తాగునీటి కటకట

కలంజ్యోతి, హైదరాబాద్ (నవంబర్ 1) : సాధారణంగా ఫిబ్రవరి, మార్చి నెలల నుంచి మొదలయ్యే నీటి ఎద్దడి ఈసారి ముందస్తుగానే రాష్ట్రవ్యాప్తంగా విరుచుకుపడింది. అక్టోబర్ మాసంలోనే పలు జిల్లాల్లో జలాశయాలు, బోర్లలో నీటిమట్టాలు గణనీయంగా పడిపోవ డంతో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారు. వేసవి రాకముందే ఈ పరిస్థితులు ఉంటే, ముమ్మందు రోజుల్లో పరిస్థితి ఎంతటి తీ వ్రరూపం దాల్చుతుందోనని పల్లె, పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



పల్లె, పట్టణాల్లో ట్యాంకర్లే దిక్కు..

ఎల్ నినో ప్రభావంతో వర్షపా తం సమతుల్యత దెబ్బతిన డంతో గ్రామాలు, పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా సర్వత్రా నీటి కొరత స్పష్టంగా కనిపిస్తోంది. అనేక ప్రాంతాల్లో పంచాయతీ నల్లాలు, పైపులైన్లలో నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు పూర్తిస్థాయిలో ప్రైవేట్, ప్రభుత్వ ట్యాంకర్లపైనే ఆధార పడాల్సిన దుస్థితి ఏర్పడింది. సాగునీరు అందక చేతికొచ్చిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉండటంతో అటు రైతులు కూడా లబోదిబోమంటున్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి..

ప్రస్తుత సంక్షోభ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రజలు నీటిని అత్యంత పొదుపుగా, జాగ్రత్తగా వా డుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అనవసర అవసరాలకు నీటిని వృథా చేయవద్దని, ప్రతి చుక్కను సంరక్షించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రానున్న వేసవి కాలాన్ని తట్టుకో వాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించా ల్సిన అవసరం ఉందని అధికార యంత్రాంగం పిలుపునిచ్చింది.



తాగునీటి కోసం రూ.120 కోట్లు విడుదల..

రాష్ట్రంలో నెలకొన్న తాగునీటి సమస్యను అధిగమించేందుకు ప్ర భుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రజలు పడుతున్న నీటి ఇబ్బందులను తొ లగించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక నిర్ణయం తీ సుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాం తాల్లో అత్యవసర తాగునీటి సరఫరా, బోరుబావుల మర మ్మ తులు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం రూ.120 కోట్లు విడుదల చేస్తున్న ట్లు ప్రకటించారు.

యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు..

మంజూరు చేసిన రూ.120 కోట్ల నిధులతో అధికా




లు క్షేత్రస్థాయిలో వేగంగా రంగంలోకి దిగి పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశిం చారు. ఎక్కడా కూడా ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా పెంచాలని, పాడైన మోటార్లు, బోరుబావులను వెంటనే బాగు చేయించాలని స్పష్టం చేశారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్న సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వ హించాలని కలెక్టర్లను ఆదేశించారు.



అక్రమ అండాల ముఠా గుట్టురట్టు

కలంజ్యోతి, హైదరాబాద్ (అక్టోబర్ 31) : యువతుల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని అక్రమంగా అండాలు సేక రిస్తున్న ముఠా గుట్టును పోలీ సులు రట్టు చేశారు. మ ల్కాజ్‌గిరి ఎస్‌వోటీ, బే గంపేట, సరూర్‌నగర్ పోలీసులు సంయుక్తం గా జరిపిన దాడుల్లో ఈ దందా బయటపడింది. బేగంపేట్‌లోని ప్రకాష్ నగర్‌లో మహిళా హాస్టల్ ముసుగులో, సరూర్‌నగర్ పరిధిలో అక్రమ కేంద్రాలు నిర్వహిస్తున్న ప్రధాన సూత్రధారి దుర్గా ప్రసాద్‌తో పాటు పలువురిని అదుపులోకి తీసుకు న్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా వంటి ఇతర రాష్ట్రాలు, గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వచ్చిన పేద యువతులను లక్ష్యంగా చేసుకుని, ఒక్కొక్కరికి రూ.30 వేలు చెల్లించి అండాలు సేకరిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.



30 మంది బాధితుల రక్షణ..

నిబంధనలకు విరుద్ధంగా హార్మోనల్ ఇంజెక్షన్లు ఇస్తూ యువతుల ఆరోగ్య భద్రతను ప్రమాదం లోకి నెట్టినట్లు అధికారులు గుర్తించారు. దాడుల సం ద ర్భం గా సుమారు 30 మంది యువతు లను పోలీసులు కాపాడారు. సేక రించిన అండాలను హై ద రా బా ద్ లో ని కార్పొరేట్ ఐవీఎఫ్ కేంద్రాల తో పాటు ఢిల్లీ, ముంబై వంటి నగరాల్లోని ఫెర్టిలిటీ క్లినిక్‌లకు భారీ ధరకు విక్రయిస్తున్నట్లు ఆధారాలు లభించాయి.

నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం..

అక్రమ నెట్‌వర్క్ వెనుక ఉన్న అసలు సూత్రధారు లు ఎవరు, ఏయే ప్రముఖ ఆసుపత్రులు, ఫెర్టిలిటీ సెంటర్లకు సంబంధాలు ఉన్నాయనే కోణంలో సమగ్ర విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. చట్టవిరుద్ధంగా సాగుతున్న ఈ వ్యవ హారంపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

నవంబర్ 30న తుది ఓటరు జాబితా

- **నవంబర్ 26 వరకు అభ్యంతరాలకు అవకాశం**
- **ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 ఆఖరు**
- **కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (అక్టోబర్ 31) : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐ ఆర్) గడువును ఎన్నికల సంఘం పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడా రు. నవంబర్ 26 వరకు ఓటరు జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, నవంబర్ 30న తుది జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు



చునావ్ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 ఆఖరు..

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో ఇప్పటివరకు 29,890 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు కాగా, 1,335 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



దేశ సమగ్రత కోసం ఇందిరాగాంధీ కృషి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీహరిరావు

కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 31) : దేశ సమగ్రత కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందని నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కె శ్రీహరి రావు కొనియాడారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా బాధ్య తలు చేపట్టి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశ పరిపాలనలో తనదైన ముద్ర వేశారని పేర్కొన్నా రు. దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయ మన్నారు. ముఖ్యంగా బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు వంటి కీలక నిర్ణయాలతో దేశ ఆర్థిక, సామాజిక రంగాల్లో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆమె ప్రవే శపెట్టిన కార్యక్రమాలు భారత రాజకీయ చరిత్ర లో ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. దేశం ఎదుర్కొన్న అనేక క్లిష్ట పరిస్థితుల్లో ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్న నాయకురాలిగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.

కలం జ్యోతి

తెలుగు దినపత్రిక

3

ఆదివారం 01.11.2026

www.kalamjyothi.com



పటేల్ జీవితం ఆచరణీయం

బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

కలం జ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 31) : భారతరత్న, ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జీవితం నేటికీ ఆదర్శప్రాయమని బీజేఎల్పీ నేత , ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కొనియాడారు. పటేల్ 151వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ పటేల్ జీవితం త్యాగం, ధైర్యసాహసాలు, దేశభక్తికి ప్రతీక అని, ఆయన ఆదర్శాలు ప్రతి భారతీయ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాల నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించి, ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన సేవలను భారత ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూమయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్‌రాథోడ్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కావొద్దు

గీతాంజలి స్కూల్ ప్రిన్సిపాల్ రిన్సీజార్జ్



కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (అక్టోబర్ 31) : జిల్లా కేంద్రంలోని గీతాంజలి అప్పర్ ప్రైమరీ పాఠశాలలో అక్టోబర్ 31నవంట రుచుల కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రిన్సీ జార్జ్ మాట్లాడుతూ...ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆహార తయారీ, వడ్డింపు, పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు, పరిశుభ్రత గురించి తెలుసుకున్నరని ప్రిన్సిపల్ అన్నారు. అలాగే డబ్బు సంపాదించడం, పొదుపు చేయడం, డబ్బు విలువను గుర్తించడం, కష్టమర్లతో మర్యాదగా మాట్లాడటం, కమ్యూనికేషన్, వ్యాపార నైపుణ్యాలను విద్యార్థులు అవగాహన చేసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు పుస్తకాలకి పరిమితం కాకుండా అన్ని రంగాలపై అవగాహన కలిగి మంచి నైపుణ్యం కలిగి ఉండాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ రిన్సీ జార్జ్ తెలిపారు. విద్యార్థులు వంటకాలు ఏసి తోటి విద్యార్థులకు విక్రయించారు.



భూసేకరణ వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలి

కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (అక్టోబర్ 31) : జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, ప్రధాన కాలువల నిర్మాణం కోసం సేకరించిన భూముల వివరాలను భూభారతి రెవెన్యూ రికార్డుల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 75 గ్రామాల్లో భూముల రీసర్వే కొనసాగుతుండగా, ఇప్పటివరకు 15 గ్రామాల్లో పూర్తయిందని తెలిపారు. సేకరించిన భూములను నీటిపారుదల శాఖ ప్రభుత్వ భూములుగా గుర్తించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని పెండింగ్ భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య, భూసేకరణ ప్రత్యేక అధికారి అరుణ రెడ్డి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసమే అగ్రి స్టాక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు

కలెక్టర్ భవేష్ మిశ్రా

కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 31) : వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయటంతో పాటు రైతుసంక్షేమం లక్ష్యంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమర్థవంతంగా పని చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.వినూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో డిజిటల్ విధానాలను అమలు చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.వ్యవసాయ రంగ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలన్నారు.వ్యవసాయ పథకాలు రైతులకు అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుజాత, ఉద్యానవన శాఖ అధికారి రమణ, డీఆర్డీఓ విజయలక్ష్మి, సీపీఓ గంగారెడ్డి, డీసీఎస్ఓ రాజేందర్, డీవీఏహెచ్ఓ సురేష్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, ఎల్డీఎం రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలి

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో మనం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. భారత తొలి ఉప ప్రధాని, మాజీ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి పటేల్ అని కొనియాడారు. అధికారులు, సిబ్బంది అంతా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని తెలిపారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల వినూత్న నిరసన

కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (అక్టోబర్ 31) : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు వినూత్న నిరసన చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న నిరవధిక సమ్మె శనివారంతో 19వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు చేతులకు సంకెళ్లు ధరించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ఎం జేఏసీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న ఉద్యోగుల జీవితాలు అభద్రతలో కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 78 కేడర్లలో పనిచేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి కుటుంబాలకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ పాషా, హైమావతి, శ్రీనివాసులు, డాక్టర్ రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, గోపి, రాజయ్య పాల్గొన్నారు.

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 01.11.2026
4
www.kalamjyothi.com

బాలల భద్రత సమాజ బాధ్యత

- సురక్షితమైన బాల్యాన్ని అందించాలి
- సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానిచంద్ర



కలంజ్యోతి, సంగారెడ్డి (అక్టోబర్ 31) : ప్రతి చిన్నారికి సురక్షితమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ జి. భవాని చంద్ర పేర్కొన్నారు. సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కరుణ హైస్కూల్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైంగిక వేధింపులు, శారీరక, మానసిక హింస, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, అక్రమ రవాణా వంటి సమస్యలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా అధికారులకు తెలియజేయాలని చెప్పారు.

హక్కులు, చట్టాలపై అవగాహన అవసరం..

బాలల రక్షణ కోసం అమలులో ఉన్న చట్టాల గురించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య వివరించారు. పోక్సో చట్టం ద్వారా లభించే రక్షణ, లైంగిక నేరాలపై ఫిర్యాదుల నమోదు విధానాన్ని తెలియజేశారు. విద్యా హక్కు, సమానత్వ హక్కు, సురక్షిత వాతావరణంలో జీవించే హక్కులపై అవగాహన కల్పించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా పెద్దలకు చెప్పాలని, అవసరమైన సమయాల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

బాధిత పిల్లలకు ఉచిత న్యాయ సహాయం..

పాఠశాలల్లో ర్యాగింగ్, వేధింపుల నివారణ, సైబర్ నేరాలు, ఇంటర్నెట్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం, సలహాలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రతి బాల్యానికి రక్షణ, ప్రతి చిన్నారికి భద్రత, ప్రతి బిడ్డకు హక్కులు అనే నినాదంతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ హక్కులతో పాటు ఇతరుల హక్కులనూ గౌరవించాలని అధికారులు పిలుపునిచ్చారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

డీహెచ్ఆర్‌సీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్



కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 31) : విద్యార్థులకు చట్టాలు, హక్కులు, వ్యక్తిగత భద్రతపై స్పష్టమైన అవగాహన ఉండాలని న్యాయ నిపుణులు సూచించారు. పట్టణంలోని ధ్రువోడిల్స్ హైస్కూల్‌లో డీహెచ్ఆర్‌సీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ కమిటీ సభ్యులు, న్యాయవాదులు డి. సాంబయ్య, టి. సునీత, ఎన్. రమేష్, ఎ. సుధీర్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, వేధింపుల నివారణ చట్టాలను వివరించారు. సమస్యలు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

సమాజ అభివృద్ధికి బాలలే పునాది..

నైతిక విలువలతో కూడిన విద్యతో పాటు సామాజిక బాధ్యత, చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని డీహెచ్ఆర్‌సీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీహెచ్ఆర్‌సీ జిల్లా ఉపాధ్యక్షుడు భేతి భాస్కర్, జనరల్ సెక్రటరీ చెన్నారి రవి, చెన్నారావుపేట మండల చైర్మన్ బర్ల యాకయ్య, నర్సంపేట పట్టణ సెక్రటరీ గాండ్ల శ్రీనివాస్, నర్సంపేట పట్టణ యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, కమిటీ సభ్యులు పడిచర్ల రమేష్, పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య సేవలు మానవత్వంతో ఉండాలి

- ఆసుపత్రి అంటే సేవా మందిరం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి





కలంజ్యోతి, పటాన్‌చెరు (అక్టోబర్ 31) : పటాన్‌చెరు పట్టణంలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన ప్రాచీన్ గ్లోబల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మాద్రి పృథ్వీరాజ్ ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాద్రి దేవేందర్ రాజు, నాయకులు హాజరయ్యారు. ఆసుపత్రి అంటే కేవలం వ్యాపారం కాదని, ఆపదలో ఉన్న ప్రాణాలకు భరోసా కల్పించే సేవా మందిరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమగ్ర వైద్య సేవలతో కూడిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఈ ప్రాంతంలో అందుబాటులోకి రావడం హర్షణీయమని తెలిపారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలి..

ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా, మానవత్వం, సేవాభావంతో సేవలు అందించడం ఎంతో అవసరమని ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన చికిత్స అందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రాచీన్ గ్లోబల్ హాస్పిటల్ కీలక పాత్ర పోషించాలని కోరుతూ ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

కలెక్టర్‌కు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల సంఘీభావం



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

బేషరతుగా క్షమాపణకు డిమాండ్

కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 31) : ఇటీవల కొందరు నిర్మల్ కలెక్టర్ భవేష్ మిశ్రా కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసి కలెక్టర్‌కు సంఘీభావం ప్రకటించారు. నిర్మల్ జిల్లా బైంసా పురపాలక సంఘ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ అమలుపై నిర్వహించిన సమావేశానికి హాజరైన కలెక్టర్ భవేశ్ మిశ్రాపై పలువురు చేసిన వ్యాఖ్యల పట్ల టీజీఈఈ జేఈఈ, పెన్షనర్ల సంఘం నాయకులు శనివారం నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నిజాయితీ, నిబద్ధత కలిగిన ఐఏఎస్ అధికారిగా గుర్తింపు పొందిన కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న అధికారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. బైంసా పట్టణ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న కలెక్టర్‌కు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు ఎల్లవేళలా అండగా ఉంటాయని స్పష్టం చేశారు. కలెక్టర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించినా, అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈఈజేఈఈ గౌరవాధ్యక్షుడు ఎం.సి. లింగన్న, చైర్మన్ వి. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పి.సి. రెడ్డి, టీజీవో ప్రధాన కార్యదర్శి రమేష్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి రవికుమార్, పెన్షనర్ల సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం


దేశ ప్రగతికి విశేష కృషి చేసిన ఉక్కు మహిళ : ఉప సర్పంచ్ దొంతి శ్రీను

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 31) : దేశ సమగ్రత, ప్రగతి కోసం పాటుపడిన మహోన్నత నాయకురాలు ఇందిరాగాంధీ అని ఉప సర్పంచ్ దొంతి శ్రీను కొనియాడారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హరిత విప్లవం, బ్యాంకుల జాతీయీకరణ ద్వారా సామాన్యులకు సేవలు చేరువ చేసిన ఆమె దృఢ నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుండే కుమారస్వామి, మెంతుల రమేష్, జోరు వీరయ్య గౌడ్, కందిక సునీల్, వార్డు సభ్యుడు ఈసంపల్లి ఐలయ్య, మోహన్ రెడ్డి, పుల్లా రెడ్డి, శ్రీను, కొమురయ్య, సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.


కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
5
ఆదివారం 01.11.2026
www.kalamjyothi.com

అక్రమ రిజిస్ట్రేషన్లపై వేటు

తహసీల్దార్ సునీత సస్పెండ్



కలంజ్యోతి, నాగర్‌కర్నూల్ (అక్టోబర్ 31) : అక్రమ భూ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో నిర్లక్ష్యం వహించినట్లు విచారణలో తేలడంతో ఉప్పునుంతల తహసీల్దార్ ఎ.సునీతను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. అయ్యవారిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 115లో 13 ఎకరాల 17 గుంటల భూమి ఇతరుల పేర్లపై అక్రమంగా నమోదైన ఆరోపణలపై అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో విచారణ జరిపించారు. పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, భూ భారతి నమోదులను పరిశీలించగా పత్రాల ధ్రువీకరణలో లోపాలున్నట్లు గుర్తించారు. గతంలో చారకొండ తహసీల్దార్‌గా పనిచేసిన సునీత విధుల నిర్వహణలో విఫలమైనట్లు తేలడంతో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ చర్యలు అమల్లో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.



పటేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి
గోగుల రాణాప్రతాప్‌రెడ్డి

కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 31) : దేశంలోని వందలాది సంస్థానాలను ఏకం చేసి భారత సమైక్యతకు పటిష్టమైన పునాది వేసిన మహోన్నతుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కొనియాడారు. పట్టణంలోని వరంగల్ రోడ్డులో సర్దార్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ ప్రయోజనాల కోసం ఉక్కు సంకల్పంతో పనిచేసిన పటేల్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలతోనే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం పురోగమిస్తోందని తెలిపారు. యువత పటేల్ దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలను ఆదర్శంగా తీసుకుని దేశ సమగ్రతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, పట్టణ, రూరల్ అధ్యక్షులు గూడూరు సందీప్, తనుగుల అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, మాజీ ఎంపీటీసీ రాజు, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జిరుపుల వీరన్న, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, బ్రహ్మచారి, కొంకిసా విష్ణేష్, కోమండ్ల సప్తగిరి రెడ్డి, అన్వేష్, సామల ప్రవీణ్ కుమార్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మహిళ మృతి

నివాళులర్పించిన
మాజీ ఎంపీపీ అశోక్



కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 31) : చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన అంబాల కోమల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న చెన్నారావుపేట మాజీ ఎంపీపీ జక్కా అశోక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, చెన్నారావుపేట మాజీ సొసైటీ డైరెక్టర్ బషీర్, అమీనాబాద్ మాజీ సొసైటీ డైరెక్టర్ దొంతరబోయిన కొమ్మాలు, కొర్ర మోహన్, గంధం భాస్కర్, గంధం బాలరాజు, అంబాల క్రాంతి, అంబాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చిరునవ్వే కొండంత బలం

- పేదలకు అండగా సేవా కార్యక్రమాలు
- ఉచితంగా కంటి అద్దాల పంపిణీలో
  జనతా ట్రస్ట్ చైర్మన్ రాణాప్రతాప్‌రెడ్డి



కలంజ్యోతి, దుగ్గొండి (అక్టోబర్ 31) : ప్రజల ముఖాల్లోని చిరునవ్వే తమ సేవా కార్యక్రమాలకు కొండంత బలమని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. కంటి చూపు సరిగా లేకపోయినా ఆర్థిక ఇబ్బందుల వల్ల అద్దాలు కొనుగోలు చేసుకోలేని పేదలను ఆదుకోవాలనే సంకల్పంతోనే ఈ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామంలో గత నెలలో జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారిలో 175 మందికి జి.ఆర్.బి. ఫంక్షన్ హాల్‌లో ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. కంటి అద్దాలు అందుకున్న లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు అండగా నిలిచిన రాణా ప్రతాప్ రెడ్డికి, జనతా ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం..

సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి అండగా నిలుస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలడుగుల జీవన్, అన్నలింగన్న, చెల్వూరి రాజు, కొండపాక మధు, యాదగిరి నవీన్, బుట్టి రాజు, పాలడుగుల శివ, కొత్తూరి ప్రభాకర్, బూర్ల రవి, బత్తుల నాగరాజు, శ్రవణ్, కార్తీక్, టైలర్ రమేష్, తనుగుల అంబేద్కర్, అచ్చ దయాకర్, కొంకిస విగ్నేష్ గౌడ్, ఆముదాల రమేష్, గోస్కుల సందీప్, చిలువేరు అన్వేష్, జనతా ట్రస్ట్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మోడల్ స్కూళ్ల సమస్యలు పరిష్కరించాలి

- పాఠశాల విద్యాశాఖలో
  వెంటనే విలీనం చేయాలి
- నవంబర్ 17న
  చలో హైదరాబాద్ చేపడతాం



కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 31) : తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అమీనాబాద్ పాఠశాల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎంఎస్ జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో నాయకుడు గుంటి సురేష్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ తరహాలో మోడల్ స్కూళ్లను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. జీవో 317ను అమలు చేసి బదిలీలు, పదోన్నతులు కల్పించడంతో పాటు కారుణ్య నియామకాలు, ఈహెచ్ఎస్ సౌకర్యం, సీపీఎస్ గ్రాంట్ తదితర 12 ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని స్పష్టం చేశారు.

నవంబర్ 17న చలో హైదరాబాద్ చేపడతాం..

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నవంబర్ 2 నుంచి మండల, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే నవంబర్ 17న చలో హైదరాబాద్ పేరిట పాఠశాల విద్యా డైరెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయులు హెచ్చరించారు.




రవీందర్‌రెడ్డి సేవలు అభినందనీయం

ఘనంగా ఉద్యోగ విరమణ వీడ్కోలు
ఈదూనూరి దంపతులకు ఘన సత్కారం

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 31) : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్, పీఆర్‌టీయూ టీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదూనూరి రవీందర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి దంపతులను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చొరవతో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని, తన సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానాన్ని రవీందర్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. విరమణ పొందినా ఉపాధ్యాయుల కోసం తన సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి..

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి దేశ భవిష్యత్తుకు బాటలు వేయాలని రవీందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్, ఎంఈవో మానుపాటి పాపమ్మ, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, ఏఏపీసీ చైర్‌పర్సన్లు గంగిడి కవిత, కందిపూలమ్మ, మండల బాధ్యులు పూజారి సురేందర్, వెంకన్న, పరుపాటి సుధాకర్ రెడ్డి, పోలేపల్లి రవి, ఉపాధ్యాయురాలు కందిమల్ల రజని, ఇన్‌చార్జి హెచ్ఎం ఇల్ల సూరయ్య, ఉపాధ్యాయులు అనిల్ కుమార్ పూదోట, మర్రి రాజు, కోర్పోజు మంజుల రాణి, కన్యధార అనిల్ కుమార్, ఆరాధనా, భూక్యా క్రాంతి, సునీత, మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆ టైంలో మానసికంగా

కుంగిపోయా

ఆ సమయంలో మానసికంగా కుంగిపోయా గతంలో జరిగిన లవ్ బ్రేకప్ తనను మానసికంగా తీవ్రంగా కుంగదీసిందని నటి రెజీనా కసాండ్రా వెల్లడించారు. సుందర్ సి దర్శకత్వంలో నయనతార ప్రధాన పాత్రలో నటిస్తున్న 'మూకుత్తి అమ్మన్-2' సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న ఆమె, ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై స్పందించారు. 2020లో ముగిసిన తన ప్రేమబంధంలో తీవ్ర నమ్మకద్రోహానికి గురయ్యానని, ఆ బాధ నుంచి బయటపడేందుకు తీవ్ర మానసిక సంఘర్షణ ఎదుర్కొన్నట్లు వివరించారు. ఆ చేదు అనుభవం తర్వాత బంధాలకు దూరంగా ఉంటూ తనపై తాను దృష్టి సారించానని, ప్రస్తుతం పూర్తి దృష్టి సినిమాలపైనే ఉందని రెజీనా స్పష్టం చేశారు.

Printed and Published by PENDYALA JYOTHI on behalf of PENDYALA JYOTHI, Printed at Rudra Kakatiya Printers and Graphics H.no.183/85/12/38, Somidi Road, Kazipet, Warangal, 506003., Published at H.No. 30/1/426, Madikonda, Kazipet, Hanumakonda District. Telangana, 506142, Editor : RAMESH PENDYALA. Ph : 9494 009 003.